

దీపావళి : 27-10-1991 :: విశాఖ నగర ప్రథమ మహిళ - శ్రీమతి సర్వలక్ష్మి ; ప్రథమ పౌరుడు - శ్రీ డి.వి. సుబ్బారావు గారలు 'రచన' ప్రారంభ సంచికను సంయుక్తంగా ఆవిష్కరించిన సందర్భం!



సంపుటి : 14
సంచిక : 10
జనవరి : 2015

# రచన
ఇంటింటిపత్రిక

267

పేజీలు : 100
వెల : ` 30/-


ముఖచిత్రం :: సంక్రాంతి కోడి పందేలు బుర్రకథ :: చిత్రకారుడు : బాపు (1966)


చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



సంపాదకీయం..... 5

బాపు ఉత్తరరచన

పేజీలు : 80 – 97


## శీర్షికలు


పజిలింగ్ పజిల్ – 267
నిర్వహణ : 'విరాట్' 8

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 19

సాహితీ వైద్యం
– వసుంధర 27


## సీరియల్ రచనలు


మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 11

చిలకా ఎగిపో....! – వసుంధర 74

అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 77


## కథలు


కథాపీఠం కథ ...
ఎండమావి – మ. రుక్మిణీగోపాల్ 20

కథాపీఠం కథ ... సీతమ్మత్త
– ఎం.వి. రామిరెడ్డి 35

కథాపీఠం కథ ... పిల్లి
– నల్ల భూమయ్య 50

కథాపీఠం కథ ... నీ జతగా నే నుండాలి...
– మాలా కుమార్ 59

కథాపీఠం కథ ... జనం మధ్య
– రవి చిమట 66


వచ్చే ప్రత్యేక సంచికలో..........

బాపు ఉత్తరరచన

కథకులు....
వసుంధర : కాకాని చక్రపాణి :
భైరవభట్ల విజయాదిత్య తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**

**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



"...ఎవరూ... మేయరుగారా?"

'సుబ్బారావుగారెక్కడా...?' అన్న నా ప్రశ్నకు సమాధానంగా ఓ మిత్రుడు వేసిన తిరుగు ప్రశ్న ఇది.

నవంబరు 9న విశాఖలో కారాగారి నవతీతరణం కోసం వెళ్లినప్పుడు తప్పక కలవాలనుకున్న ఇద్దరిలో ఒకరు శ్రీ డి.వి. సుబ్బారావుగారు. నేనక్కడ ఓ కేంద్ర ప్రభుత్వ సంస్థలో ఉద్యోగిస్తున్నప్పుడు ఆయన ఆ సంస్థకు లీగల్ ఎడ్వయిజర్. మేనేజిమెంట్ తరపున కోర్టు కేసుల విషయమై వారిని తరచూ కలుస్తూండడం జరిగేది. ఆ 14 ఏళ్ల పరిచయం వారితో చాలా మంచి సాన్నిహిత్యాన్ని ఏర్పరచింది. నేను నిర్వహించిన చాలా సాహిత్య కార్యక్రమాలకు ఆయన వస్తుండేవారు. విశాఖలో సామాజిక, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చేయూత నిచ్చిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యులు! ఏ కార్యక్రమానికి వెళ్లినా నిర్వహణా సంస్థ గురించీ, ఆనాటి కార్యక్రమం గురించీ కూలంకషంగా తెలుసుకుని అతి చక్కటి హితవు పలికేవారు-ప్రసంగించేవారు. అది ఆయన ప్రత్యేకత!

ఆయన మృదుభాషి. మాట ఎంత మెత్తగా, సున్నితంగా ఉంటుందో అంతకు మించి ఖచ్చితంగానూ, దృఢంగానూ ఉంటుంది. అలాంటి విలక్షణ వ్యక్తిత్వమే ఆయన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా, వుడా అధ్యక్షునిగా, విశాఖ నగర మేయర్‌గా సమున్నత గౌరవాల్నిచ్చింది. అ పదవులకే వన్నెతెచ్చిన మనీషి ఆయన.

ఆ తర్వాత ఎందరు మేయర్లు వచ్చినా విశాఖ వాసులు ఇప్పటికీ ఆయన్ను 'మేయరుగారు' అని పిల్చుకుంటున్నారంటే విశాఖ వాసులకు ఆయన చేసిన నిస్వార్థసేవ ఎలాంటిదో ఎవరికైనా అవగత మౌతుంది.

ఆజానుబాహువు అన్నమాట శ్రీ డి.వి. సుబ్బారావుగారికి సరిగ్గా సరిపోతుంది.

అలాంటి మనిషి మూడో వంతుకు తగ్గిపోయి కనబడడంతో ఆ రోజు పై ప్రశ్న వేయాల్సి వచ్చింది.

నవతీతరణం తర్వాత వారితో పదిహేను నిమిషాలు గడపడం జరిగింది.

ఆప్యాయంగా కులాసా ప్రశ్నలు అడిగి, 'రచన చూస్తూనే ఉన్నాను. మీ పట్టుదల నెరవేర్చుకున్నారు' అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఆ రోజు వారిని కారు దాకా తోడ్కొని వెళ్లి శెలవు తీసుకొనడం జరిగింది. అలా ఆ రోజు చేయడం యాధృచ్ఛికం! అదే చివరి 'శెలవు' అని ఆయన పరమపదించిన 20-12-2014 నాడు మాత్రమే అవగతమయింది.

27-10-1991 (ఆదివారం) నాడు 'రచన' ప్రారంభ దీపావళి సంచికను శ్రీ డి.వి. సుబ్బారావుగారు తన ధర్మపత్ని శ్రీమతి సర్వలక్ష్మిగారితో కలిసి సంయుక్తంగా ఆవిష్కరించి, ఆశీర్వదించారు.

'శాయిగారు ఒడిదుడుకులను దాటుకుంటూ తాననుకున్నది సాధించగలరన్నది నా నమ్మకం. ఆయనతో నాకున్న పదేళ్ల సాన్నిహిత్యంతో చెబుతున్న మాటలివి' అన్న ఆయన మాటలు ఇప్పటికీ మరిచిపోలేనివి.

ఆ నాటి ఆవిష్కరణ కార్యక్రమం అయిన తర్వాత ఆయన ఒక సామాన్య పాఠకుడిగా 'రచన' చందాదారుడిగా చేరడం ఆయన వ్యక్తిత్వాన్ని ఎవరూ చెప్పకుండానే తెలియబరుస్తుంది.

శాయి

**267**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలువు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.


– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**266 (డిసెంబరు, 2014) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

**ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...**

– సంపాదకుడు




## సీరియల్ నవల

*(గత సంచిక తరువాయి)*

**త**నేమో పున్నయ్యని చంపడానికొచ్చాడు – బాస్ పనుపున. ఆయనేమో తనని బాస్ మీదకి తిప్పి కొడుతున్నాడు.

'అమ్మో! ఈ పున్నయ్య అసాధ్యుడు' అనుకున్నాడు యువకుడు. పైకి మాత్రం, "బాస్‌తో నాకు కొన్నేళ్ల పరిచయం. మీతో ఇప్పుడిప్పుడే పరిచయం. ఎవరి మాట వింటాననుకుంటున్నారు?" అన్నాడు బింకంగా.

"ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి. అందులోనూ ఈ కొమ్ములు నువ్వు ప్రేమించిన చిలక తాతవి" నవ్వాడు పున్నయ్య.

'నీ లాజిక్‌కి హేట్సాఫ్' అని మనసులో అనుకుని, "ఇది సరి కాదు. ఇంకో మాట చెప్పండి" అన్నాడు.

"చెబుతాను, జాగ్రత్తగా విను. అప్పుడు నా నిర్ణయమే నీ దౌతుంది" అన్నాడు పున్నయ్య.

ఆయన ఏం చెప్పినా తనని మాఫియా నుంచి బయటికి లాగడానికేనని తెలుసు. ఐనా తనాయన ప్రభావానికి లోనుకాడని యువకుడికి పూర్తి నమ్మకముంది. అందుకే ఆయన చెప్పేది పూర్తి ఆసక్తితో విన్నాడు.

"బాస్ ఎవరో, ఎక్కడుంటాడో, ఏం చేస్తాడో క్షణాల మీద తెలుసుకోగల సత్తా ఉంది నీకు. ఎవరైనా నిన్ను పట్టుకుంటే బాస్ గుట్టు రట్టౌతుంది. ఆయన ప్రాణాలు దాచిన చిలకవి నువ్వు. ఇక మాఫియా విషయానికొస్తే – అక్కడ నిలదొక్కుకున్నవారంతా అల్పాయుష్కులే! నీ బాస్ కూడా సురక్షితం అనుకుందుకు లేదు. ఆయన ప్రాణాల మీద కన్నేసినవారెందరో ఉంటారు. వాళ్లు నిన్ను వెదికేలోగా నువ్వే బాస్‌ని ఫినిష్ చేస్తే – నువ్వింక పంజరంలో పక్షివి కాదు. ఎగిరే చిలకవి....."

యువకుడేదో అనబోయాడు.

పున్నయ్య వారించి, "ఇంకా చెప్పాల్సిందుంది. నువ్వు మాఫియాలో నిలదొక్కుకుంటే బాస్‌కి అభద్రతాభావం వస్తుంది. నువ్వాయన్ని ఫినిష్ చెయ్యకపోతే, ఆయన నిన్ను ఫినిష్ చెయ్యడం ఖాయం" అన్నాడు.

తన మిత్రుడు నడివయస్కుడు కూడా ఇదేమాట చెప్పి – మాఫియాలో హోదా పెరగడం శుభకరం కాదనడం యువకుడికి గుర్తొచ్చింది. ఐనా బాస్‌కి వ్యతిరేకంగా ఆలో

చించాలంటే ఏదో భయం, అసంతృప్తి....

"ఈ ఆశ్రమాన్ని నడుపుతున్న మీరు నిజంగా సత్పురుషులనుకున్నాను. కానీ మీరు వట్టి స్వార్థపరులు. మీ మనుమరాలిని నా నుంచి రక్షించడం కోసం నన్ను బలి పెట్టాలనుకుంటున్నారు. బాస్‌కి ఎదురు తిరిగితే నా అంతం తప్పదని తెలిసి ఈ సలహా ఇస్తున్నారు" – నిష్ఠూరంగా అన్నాడు యువకుడు.

"నేను స్వార్థపరుణ్ణి కాదనను. కానీ చెప్పేది పూర్తి కాకుండా ఆరోపణలు చెయ్యకు" అంటూ గొంతు సవరించుకున్నాడు పున్నయ్య.

"చిలక నిన్ను ప్రేమిస్తున్నట్లు తెలిశాక – నిన్ను అంచనా వేశాను. నీ ప్రేమ పంజరంలోంచి ఎగిరిపొమ్మని నా మనుమరాలికి చెప్పాలనుకున్నాను. కానీ దానిది అచ్చమైన ప్రేమ. తన జీవితం నాశనమైనా నిన్ను వదులుకోలేని దశలో ఉంది. నందిని ఇక్కడికొచ్చి తన కథ చెప్పాక – ఆమెను మనస్తాపానికి గురిచేసిన ప్రబుద్ధుడివి నువ్వేనని ఊహించాను. ఆమె కథ కూడా మా చిలక నిర్ణయాన్ని మార్చదని తెలుసు. కానీ ప్రేమ వ్యవహారంలో ఎదురయ్యే మనస్తాపం, అందుకు ప్రతిగా అలవర్చుకోవాల్సిన మనోనిబ్బరం గురించి నేరుగా నందిని ద్వారానే తెలుసుకుంటుందని ఇప్పుడు వాళ్లిద్దర్నీ లోపలికి పంపించాను. ఇప్పుడు నీకు ఎగిరిపోవాల్సిన రెండే రెండు చిలకల గురించి చెప్పాలి. ఒకటి బాస్ ప్రాణాలు దాచిన చిలక. రెండు నా దేహపంజరంలో చిలక"

ఉలిక్కిపడ్డాడు యువకుడు –

"మీ దేహపంజరంలో చిలకంటే?"

"నీ బాస్ నిన్ను నమ్మాలన్నా, గౌరవించాలన్నా, నీకు భయపడాలన్నా, ఆయన వద్ద నీ విలువ విపరీతంగా పెరిగిపోవాలన్నా – నీ మిషన్ జయప్రదం కావాలి. నేనూ చాలా కాలం బ్రతికాను. అర్థవంతంగా బ్రతికాను. ఓ మనిషిని మాఫియా నుంచి కాపాడ్డానికీ, ఓ ప్రమాదకరమైన మాఫియా మనిషిని అంతం చెయ్యడానికీ, నా మనుమరాలికి ప్రేమించినవాడు దక్కడానికీ పనికొస్తే – నా చావు కూడా అర్థవంతమని సంతోషిస్తాను..."

నివ్వెరపోయాడు యువకుడు – "అంటే మీరు నా చేతిలో...." అని ఆగి, "ఇక్కడి కొచ్చినప్పుడు నా ఉద్దేశ్యం అదే కావచ్చు. కానీ ఇప్పుడు నా పరిమితులు నాకు తెలిశాయి. మిమ్మల్ని చంపడం నా వల్ల కాదు" అన్నాడు.

"అది నాకూ తెలుసు. కానీ చిలక నా దేహపంజరం

## మారిన బ్యాంకు చెక్కులు

**అ**న్ని బ్యాంకులవారూ **సి.టి.యస్.** చెక్కులను మాత్రమే అంగీకరిస్తున్నారు.

అయినా ఇంకా కొంతమంది రచనాభిమానులు చందాకాలపరిమితి పొడిగించే సందర్భంలోనూ, ఇతర సందర్భాలలోనూ మామూలు చెక్కులనే పంపిస్తున్నారు. వాటిని బ్యాంకువారు త్రిప్పి పంపడమే గాకుండా రు. 56/– అపరాధ రుసుము క్రింద వసూలు చేస్తున్నారు. దయచేసి రచనాభిమానులందరూ సి.టి.యస్. చెక్కులను మాత్రమే పంపుతూ సహకరించవలసిందిగా మనవి.

– సంపాదకుడు


**చందాదారులు కండి!**
**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**24 సంచికలకు :: రు. 700 మాత్రమే!** (రు. 20 ఆదా!)
**36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!** (రు. 30 ఆదా!)
**48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!** (రు. 40 ఆదా!)
**60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!** (రు. 50 ఆదా!)
**100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!** (రు. 200 ఆదా!)
**జీవిత చందా : రు. 7000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు – US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు – US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా – US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు – US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు – US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా – US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

లోంచి ఎగిరిపోవాలని తహతహలాడుతోంది. నీ రాక భగవన్నిర్ణయం. నా ప్రాణం నువ్వు తియ్యనక్కర్లేదు. తీశానన్న క్రెడిట్ తీసుకో....." అన్నాడు పున్నయ్య నవ్వి.

'అంటే ఆయన తన ప్రాణాలు తనే తీసుకుంటాడా?' – ఆ ఆలోచనకే యువకుడు చలించిపోయాడు – "మీరు మనిషి కాదు. దేవుడు" అంటూ చేతులు జోడించాడు.

"ఇలాంటి మాటలు నాకు నచ్చవు. నేను మనిషినే అనుకుంటే నన్ను అనుసరించాల్సి వస్తుంది. దేవుడంటే ఓ నమస్కారంతో బాధ్యత తీరిపోతుంది'' అన్నాడు పున్నయ్య.

"మీరు మనిషేనని ఒప్పుకుంటాను. మీ దేహపంజరంలో చిలకని మాత్రం అప్పుడే ఎగిరిపోనివ్వకండి. మీరు కల కాలం బ్రతకాలి. అదీ నా కోరిక" – యువకుడి గొంతులో వేడుకోలు.


## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :.................................................................................

పత్రిక పంపవలసిన

పూర్తి చిరునామా :

.....................................................................

.................................................................................

.................................................................................

.................................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

267

**1-9-286/2/P,**

**రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,**

**హైదరాబాద్ - 500 044**

**ఫోన్ : 040 - 27071500**

Your e-mail ID : ..................................................................


"కానీ నా కోరిక నా మనుమరాలి పెళ్లి..." – దృఢంగా అన్నాడు పున్నయ్య.

"ఆ పెళ్లి జరిగితే – మీ మనుమరాలి జీవితం నాశనం కాదన్న గ్యారంటీ ఏమిటి?" – భావోద్వేగంతో అన్నాడు యువకుడు. ఆ గొంతులో భయం కూడా ఉంది.

"వెర్రివాడా! ఇంకా నీకు తెలియలేదా? చిలక నా వారసురాలు. నా తర్వాత ఈ ఆశ్రమం నడిపించేది తనే! నువ్వు నన్నేం చెయ్యలేకపోతే ఆమెనీ ఏమీ చెయ్యలేవు. నందినిని అంతగా నమ్మించి తక్షణం వదిలిపెట్టిన నువ్వు తన విషయంలో అలా చెయ్యగలిగేవా? – అదంతే..."

"అప్పుడే మీరు వారసుల గురించి మాట్లాడొద్దు. నేను మీకు మాటిస్తున్నాను. తనని నేను మోసం చెయ్యను. మాఫియా నుంచి బయటపడ్డానికి మరోవిధంగా ప్రయత్నిస్తాను. మీరు మాత్రం నిండు నూరేళ్లు బ్రతకాలి. ఇది నేను మనస్ఫూర్తిగా చెబుతున్న మాట!" అన్నాడు యువకుడు ఉద్వేగంగా.

పున్నయ్య యువకుడి ముఖంలోకి సూటిగా చూశాడు. అతడి మాటల్లో చిత్తశుద్ధి, కళ్లలో నిజాయితీ చూసి తృప్తిగా నిట్టూర్చాడు.

ఉన్నట్లుండి గట్టిగా, "చిలకా, ఎగిరిపో" అని అరిచాడు.

ఆ వెంటనే విరుచుకుని వెనక్కి పడిపోయాడు.

"ఏమైంది సార్?" అంటూ యువకుడు కంగారుగా ఆయన్ని సమీపించాడు.

అంతలో లోపల్నుంచి చిలక, నందిని పరుగున అక్కడికి వచ్చారు.

నేల మీద పడి తలుపు తెరచిన పంజరంలా ఉన్న పున్నయ్యని చూసిన చిలక, "ఏమైంది?" అంటూ అతడి వంక చూసింది.

"నా పేరు లక్ష్మణ్ – సింపుల్‌గా లక్కీ అనొచ్చు" అన్నాడు యువకుడు తనామెకి అపరిచితుడైనట్లు.

తాతగారికి ఏమయిందో చెప్పినా అంతలా ఉలిక్కిపడేది కాదేమో – అతడి నోట పేరు వినబడేసరికి మ్రాన్పడిపోయిందామె.

నందినిదీ ఇంచుమించు అదే స్థితి.

అప్పుడు లక్ష్మణ్ కూడా తలుపు తెరిచిన పంజరంలా ఉన్నాడు.......

*(సమాప్తం)*

✪

సీతాశాస్త్రి గారూ -

కొత్త సంవత్సరంలో వచ్చేస్తున్నామన్నారు.

వాళ్ళింట్లో వేడుక కదా.

నవ్వుల్తో మా అబ్బాయిగారు పెట్టుకున్నారంట.

Actual గా ఆవిడ సొంత ఊరికి postpone

అయినా నీకోసం వస్తున్నాం -





కొత్త నాయిత్రులగానీ ఎల్లుండి మాత్రాన్నగానీ

V V సుబ్బారావు కలుస్తారేమోనని.

Photo లు ఇతని తోపాటి పెన్ను.

బాపు

BVS RamaRao
(Robert Tailor)
Boat Supt.
Godavari Headworks
DOWLESWARAM
East Godavari Dt.



*101 apparsami koil street mylapore madras-4 phone 73444*

**bapu**

[illegible] వస్తావని తెలిసింది.

ఎప్పుడొచ్చేదీ కచ్చితంగా రాయి.

[illegible]

బాపు

[illegible]

తమ చిన్న కుమారుని మొదటి పుట్టిన రోజు సందర్భంగా....



శ్రీ కౌముది
మీ ముంగిట్లో సాహితీ చంద్రిక

'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

# కథల పోటీ - 2015

***బహుమతులు: పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500 /-***

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000 /-***

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2015 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 5, 2015 ఫలితాల ప్రకటన: మే 1, 2015**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** రచన మాసపత్రిక
**1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044**

లేదా

**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**
**Email: editor@koumudi.net**

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.


**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**



దీపావళి : 27-10-1991 :: విశాఖ నగర మేయర్ శ్రీ డి.వి. సుబ్బారావుగారు చందాదారునిగా చేరిన దృశ్యం!



దీపావళి : 27-10-1991 :: ప్రారంభ సంచిక రచయితగా 'రచన' ప్రతిని విశాఖ నగర మేయర్
శ్రీ డి.వి. సుబ్బారావుగారి నుంచి అందుకుంటున్న అవసరాల రామకృష్ణారావు!




1966-67లో 'ఆంధ్రప్రభ' దినపత్రికలో ప్రతిరోజూ ప్రచురింపబడిన బాపుగారి కార్టూన్ స్ట్రిప్స్!
గిరీశం పాత్రతో ఆనాటి విజయవాడ నేపథ్యంగా రాజకీయాలతో చెడుగుడు ఆట!
వివిధ సందర్భాలలో మరో 35 మంది గిరీశాల బాపు బొమ్మలు ప్రత్యేకం!
1/4 డెమీ సైజు : 109 పేజీలు : వెల : ₹200/-
ఎమ్.ఓ./మల్టీసిటీ చెక్/డి.డి. ద్వారా ₹200/- పంపితే, ఖర్చులు
భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపగలము. విపిపి పద్ధతి లేదు!
Multi-City Cheque/DD to be drawn in favour of "VAHINI BOOKS" payable at "HYDERABAD"
and sent to : Vahini Books, 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044